మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 4.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 129 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సోమవారం, సూర్యోదయం: 6-16, సూర్యాస్తమయం: 5-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 11-25 వరకు. నక్షత్రం: అనురాధ ఉదయం 8-04 వరకు, తదుపరి జ్యేష్ఠ. వర్జ్యం: పగలు 2-04 నుంచి పగలు 3-47 వరకు. రాహుకాలం: ఉదయం 7-42 నుంచి ఉదయం 9-08 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-39 నుంచి పగలు 3-25 వరకు. అమృతకాలం: రాత్రి 12-19 నుంచి రాత్రి 2-02 వరకు.



ఎత్తయిన గాంధీ విగ్రహం ఎందుకు?

భారీ విగ్రహాలకు నేను వ్యతిరేకం

ప్రజాధనం వృథా చేయొద్దు

విద్య, వైద్యానికి ఖర్చు చేయండి

గాంధీ మునిమనువడు తుషార్‌గాంధీ సూచన

› 11




## నువ్వా.. నేనా?

ట్రంప్, కమల మధ్య హోరాహోరీ.. రేపే ఎన్నికలు

› 7

### ● కుదిరిన ఒప్పందం




**17.07.2024**

*అసైన్డ్ భూమి తీసుకుని ప్రతిగా.. లేఅవుట్ తర్వాత వెయ్యి గజాల స్థలం, రూ.10 లక్షలు ఇస్తామంటూ ప్రవీణ్‌రెడ్డి జూలై 17న రైతుతో చేసుకున్న అగ్రిమెంట్ కాపీ*

### ● బయటపెట్టిన నమస్తే తెలంగాణ





**31.10.2024**

నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అగ్రిమెంట్ల వ్యవహారాన్ని బయటపెడుతూ నమస్తే తెలంగాణ ప్రచురించిన కథనం


### ● తహసీల్దార్ ఫిర్యాదు

**31.10.2024**

నమస్తే తెలంగాణ బయటపెట్టిన ల్యాండ్ పూలింగ్ వ్యవహారంపై అక్రమాలపై దర్యాప్తు కోరుతూ అదే రోజున బాలాపూర్ తహసీల్దార్ మీర్‌పేట్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు కాపీ





### ● గుర్తు తెలియని వ్యక్తులట!





**31.10.2024:** తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ. ప్రవీణ్‌రెడ్డి పేరును నమస్తే తెలంగాణ బయట పెట్టినప్పటికీ.. ఏ ఒత్తిళ్లు పనిచేశాయో గానీ పోలీసులు 'గుర్తుతెలియని వ్యక్తులే' నిందితులు అన్నట్టుగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొనడం గమనార్హం.

### ● చివరికి ఒప్పుకోలు..




**31.10.2024:** అదే ఎఫ్ఐఆర్ నంబర్!.. అదే తేదీ, సమయం! కొందరు పెద్దల ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్తూ 'నమస్తే' మరో కథనాన్ని ప్రచురించగానే అప్పటివరకు ఎఫ్ఐఆర్‌లో 'గుర్తుతెలియని వ్యక్తులు'గా ఉన్నచోట ప్రవీణ్‌రెడ్డి పేరు వచ్చి చేరింది.

### ● ప్రవీణ్‌రెడ్డిపై రైతు ఫిర్యాదు



**03.11.2024**

భూముల కోసం ప్రవీణ్‌రెడ్డి అనుచరుల దౌర్జన్యాలు, రైతులకు వేధింపులు నిజమేననడానికి తాజా సాక్ష్యమిది. భూమి ఇవ్వనన్నందుకు తన ఇంటిముందు రాత్రికి రాత్రి కందకం తవ్వారని పేర్కొంటూ మీర్‌పేట్ పోలీసులకు రైతు నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు కాపీ.



## రైతుల కోసం ప్రశ్నిస్తే కేసులా?.. ఇదేనా ప్రజాపాలన?

# బిగ్ దబాయింపు

## అక్రమాలను బయటపెట్టిన వారిపైనే కేసులా? ఆధారాలున్నా కాపాడుతున్నదెవరు?

(స్పెషల్ టాస్క్‌బ్యూరో)

నాదర్‌గుల్ అసైన్డ్ భూములను అక్రమంగా పూలింగ్ చేస్తున్న వ్యవహారంపై నమస్తే తెలంగాణ పూర్తి ఆధారాలతో కథనం ప్రచురించింది. అయితే అక్రమాలకు అంటకాగుతున్న కొందరు పెద్దలు.. అటు రైతులను, ఇటు నమస్తే తెలంగాణను బెదిరించి లొంగదీసుకోవాలని విఫల యత్నం చేస్తున్నారు. సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగింది? రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామం సర్వే నంబరు 92లో దాదాపు 300 ఎకరాల అసైన్డ్ భూమిని సేకరించేందుకు ప్రవీణ్‌రెడ్డి, ఆయన వెనక ఉన్న కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్టు నమస్తే తెలంగాణ అక్టోబరు 31 గురువారం రోజున 'బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్' పేరిట కథనం ప్రచురించింది. నిరుపేదలకు సర్కారు ఇచ్చిన అసైన్డ్ భూమిని, తిరిగి తీసుకోవాలంటే చట్ట ప్రకారం అదీ కేవలం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం. అసైన్డ్ భూమిని సేకరించే అధికారం ప్రైవేటు వ్యక్తులకు లేనేలేదు. ఈ విషయాన్నే నమస్తే తెలంగాణ స్పష్టంచేసింది. ఒకవేళ అసైనీలు తమ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే, అది చెల్లదనీ, దీనివల్ల ప్రభుత్వం ఆ భూమిని రైతుల నుంచి తిరిగి తీసుకునే ప్రమాదం ఉన్నదనీ నమస్తే తెలంగాణ అప్రమత్తం చేసింది. రైతులు నష్టపోవద్దనే ఉద్దేశంతో వారిని చైతన్య పరిచే ప్రయత్నం చేసింది. కానీ 'నమస్తే తెలంగాణ' పైనే ఉల్టా కేసులు పెట్టడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. దీని వెనుక ఏ ఒత్తిళ్లు పనిచేశాయి? అక్రమార్కులకు అంటకాగుతున్నదెవరు?

**ప్రశ్న- 1.** ఒక రైతు ఫిర్యాదు చేశాడనే పేరుతో పోలీసులు నమస్తే తెలంగాణపై పలు సెక్షన్ల కింద కేసు పెట్టారు. చట్ట వ్యతిరేకంగా జరుగుతున్న వ్యవహారాన్ని వెలుగులోకి తెస్తే, రైతుల శ్రేయస్సు దృష్ట్యా ప్రచురిస్తే కేసులు పెడుతరా?

**ప్రశ్న- 2.** 'నమస్తే తెలంగాణ'ది తప్పుడు కథనమని, సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, పలు సెల్ఫ్ కాంట్రడిక్షన్స్‌తో ఆదివారం డీసీపీ పేరిట పోలీసు శాఖ ప్రెస్‌నోట్ విడుదల చేసింది. దాని ప్రకారం చూసినా.. అక్కడ అసైన్డ్ భూమి లావాదేవీలకు సంబంధించి అక్రమాలు జరిగినట్టు స్థానిక తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. దానిపై విచారణ జరుపుతున్నామని కూడా పోలీసులు పేర్కొన్నారు. తహసీల్దార్ ఫిర్యాదు చేశారంటేనే 'నమస్తే తెలంగాణ' కథనం సత్యమని రుజువైంది. అలాంటప్పుడు ఏ ప్రాతిపదికన 'నమస్తే తెలంగాణ'పై కేసు పెట్టారు?

**ప్రశ్న- 3.** తహసీల్దారు ఫిర్యాదు మేరకు ప్రవీణ్‌రెడ్డిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, విచారించినట్టు పోలీసు శాఖ తన ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నది. అసైన్డ్ లావాదేవీల వెనక ప్రవీణ్‌రెడ్డి అనే వ్యక్తి ఉన్నట్టు 'నమస్తే తెలంగాణ' ముందే చెప్పింది. అంటే ప్రవీణ్‌రెడ్డి అనే వ్యక్తి పాత్ర గురించి పూర్తి స్పష్టత ఉన్నది. అలాంటప్పుడు శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో 'నమస్తే తెలంగాణ' చేజిక్కిన ఎఫ్ఐఆర్ కాపీలో 'గుర్తుతెలియని వ్యక్తులు' (సమ్ అన్‌నోన్ పర్సన్స్) అని పోలీసులు ఎందుకు పేర్కొన్నట్టు? ఆ ఎఫ్ఐఆర్ కాపీ బయట పడకుండా ఎందుకు బ్లాక్ చేసినట్టు? దీని వెనక ఏ బిగ్ హ్యాండ్స్ ఒత్తిడి ఉన్నట్టు?

**ప్రశ్న- 4.** ఎఫ్ఐఆర్‌లో ప్రవీణ్‌రెడ్డి పేరు ఏది? అని ప్రశ్నిస్తూ 'నమస్తే తెలంగాణ' ఆదివారం మళ్లీ కథనం ప్రచురించింది. ఆ మధ్యాహ్నం పోలీసులు ఇదిగో ప్రవీణ్‌రెడ్డి పేరు ఉన్నది అంటూ ఓ ఎఫ్ఐఆర్ కాపీని రిలీజ్ చేశారు. అదే సమయంలో గాంధీభవన్‌లో టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ఎఫ్ఐఆర్‌లో ప్రవీణ్‌రెడ్డి పేరు ఉన్నదని వెల్లడించారు. మామూలుగా ఎఫ్ఐఆర్ ఒకసారే నమోదవుతుంది. ముందు 'నమస్తే తెలంగాణ' చేజిక్కిన ఎఫ్ఐఆర్‌లో 'అన్‌నోన్ పర్సన్స్' అని ఎందుకున్నది? తర్వాత సేమ్ నంబర్‌తో పోలీసులు విడుదల చేసిన ఎఫ్ఐఆర్ కాపీలో ప్రవీణ్‌రెడ్డి పేరు ఎట్లా వచ్చింది? ఎక్కడో మీర్‌పేట్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ వివరాలు మీడియాకు కూడా తెల్వక ముందే కాంగ్రెస్ ప్రతినిధికి ఎలా అందాయి? ప్రవీణ్‌రెడ్డి పేరుతో జరుగుతున్న ఒక చట్ట విరుద్ధమైన పనిని 'నమస్తే తెలంగాణ' బయటపెడితే, దానికి కాంగ్రెస్ ఎందుకు భుజాలు తడుముకున్నది? కాంగ్రెస్ కాపాడాలనుకుంటున్న ఆ బిగ్ బ్రదర్స్ ఎవరు?

**ప్రశ్న- 5.** అసైన్డ్ భూమి అక్రమ లావాదేవీలపై దర్యాప్తు కోరుతూ తహసీల్దార్ ఫిర్యాదు చేశారని 'నమస్తే తెలంగాణ' ఈ నెల 2వ తేదీన ప్రచురించిన కథనంలోనే చెప్పింది. అయితే స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ మాత్రం ఎన్నిసార్లు అడిగినా తనకు ఫిర్యాదేదీ అందలేదని చెప్తూ వచ్చారు. అయితే 31వ తేదీ సాయంత్రమే తహసీల్దార్ ఫిర్యాదు అందినట్టుగా ఆ కాపీ మీద సీఐ సంతకం ఉన్నది. మండలస్థాయి మెజిస్ట్రేట్ నుంచి ఫిర్యాదు అందినా, తనకు అందలేదని సీఐ ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చింది? ఎవరి ఒత్తిడి మేరకు ఆయన ఇలా వ్యవహరించారు?

**ప్రశ్న- 6.** తహసీల్దార్ పోలీసులకు తాను చేసిన ఫిర్యాదులో 'నమస్తే తెలంగాణ' కథనం మేరకు అని కానీ, పత్రికల్లో వచ్చిన వార్తల మేరకు అని కానీ ఎక్కడా పేర్కొనలేదు. అసైన్డ్ భూములపై అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని అధికారి తనకుతానుగా ఫిర్యాదుచేశారు. యాదృచ్ఛికంగా అదే సమయంలో 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. పత్రిక కథనం, ఎమ్మార్వో ఫిర్యాదు.. రెండింటి సారాంశం ఒక్కటే. ఎమ్మార్వో ఫిర్యాదుపై విచారణ జరుపుతున్న పోలీసులు, నమస్తే తెలంగాణపై మాత్రం కేసులు పెట్టడం ద్వంద్వనీతి కాదా? మరి పత్రికపై కేసులు పెట్టిన పోలీసులు, తహసీల్దార్ పైనా పెడ్తారా? బాధ్యతగల ప్రభుత్వ అధికారిగా తహసీల్దార్ రైతుల పక్షాన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతే బాధ్యతగా నమస్తే తెలంగాణ రైతుల పక్షాన ప్రశ్నించింది. అసైన్డ్ భూములను చెరబడుతున్న అక్రమార్కుడి వివరాలను ఆధారాలతో సహా ప్రచురించింది. వాస్తవానికి 'నమస్తే తెలంగాణ' ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చాకే తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. అధికారి ఫిర్యాదు సక్రమమైతే, నమస్తే తెలంగాణ కథనం అసత్యం ఎట్లా అయ్యింది? అధికారి ఫిర్యాదుతో అక్రమార్కుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. అధికారి ఫిర్యాదుకు ఆధారమైన కథనాన్ని అందించిన 'నమస్తే తెలంగాణ' మీద మాత్రం కేసులు ఎలా పెట్టగలిగారు?

**ప్రశ్న- 7.** అసైన్డ్ భూమిని ప్రవీణ్‌రెడ్డి సేకరించే క్రమంలో కుదుర్చుకున్న ఒక ఒప్పందాన్ని 'నమస్తే తెలంగాణ' బయటపెట్టింది? చట్టాన్ని సంరక్షించాల్సిన పోలీసులు.. చట్ట విరుద్ధమైన పనిని ఆపాలి. ప్రభుత్వం మొత్తం భూమిని తీసుకునే ప్రమాదముందని, ఇలాంటివి చేయొద్దని రైతుని, ప్రైవేటు వ్యక్తులను ఎన్‌లైటెన్ చేయాలి. దానికి భిన్నంగా 'నమస్తే తెలంగాణ'పై కేసు పెట్టడమేమిటి? కథనం వల్ల రైతుకి జరిగిన నష్టమేమిటో, ఏ ప్రాతిపదికన కేసు పెట్టారో పోలీసులు చెప్పగలరా?

**ప్రశ్న- 8.** *'నమస్తే తెలంగాణ' కథనం, తర్వాత తహసీల్దారు ఫిర్యాదుపై విచారణ కొనసాగుతున్నదని ఆదివారం (నవంబర్ 3వ తేదీ) సాయంత్రం రాచకొండ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాంటప్పుడు 'నమస్తే తెలంగాణ'ది తప్పుడు కథనమని 31నాడే తేల్చి ఎలా కేసు నమోదు చేశారు? తప్పుడు కథనమైతే తహసీల్దార్ దేని మీద ఫిర్యాదు చేసినట్టు? దాన్ని సీఐ ఎందుకు స్వీకరించినట్టు? ఇప్పుడు రాచకొండ పోలీసులే అంగీకరించినట్టు... విచారణ దేనిమీద జరుపుతున్నట్టు?*

**ప్రశ్న- 9.** *అసైన్డ్ భూమిని ఇవ్వనందుకు, అగ్రిమెంట్లు అయిన రైతులతో కలిసి, తన ఇంటి ముందు ప్రవీణ్‌రెడ్డి జేసీబీతో కందకం తవ్వి, బెదిరింపులకు పాల్పడినట్టుగా నర్సింహ అనే రైతు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంటే అక్రమ లావాదేవీలు, బెదిరింపులు జరుగుతున్నట్టు స్పష్టంగా బయటపడింది. మరి పోలీసులు విచారణ చేయాల్సింది అక్రమ లావాదేవీల మీదనా? నమస్తే తెలంగాణ మీదనా?*




# రైతుకు బెదిరింపు

## భూమి ఇవ్వనన్నందుకు ఇంటి చుట్టూ కందకం

**నా భూమిని గుంజుకోవాలని చూస్తున్నరు**

**ఎక్స్‌కవేటర్‌తో ఇంటి ముందు గొయ్యి తవ్వారు**

**ప్రవీణ్‌రెడ్డి నుంచి నాకు రక్షణ కల్పించండి**

**ఆయన అనుచరులు దౌర్జన్యం చేస్తున్నరు**

**మీర్‌పేట్ పోలీసులకు రైతు నర్సింహ ఫిర్యాదు**

బడంగ్‌పేట, నవంబర్3 : నాదర్‌గుల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 92లో ఉన్న తమ భూమిని ప్రవీణ్‌రెడ్డి అనే వ్యక్తి బలవంతంగా లాక్కోవాలని ప్రయత్నిస్తున్నాడని గుర్రంగూడకు చెందిన రైతు ఏ నర్సింహ ఆందోళన వ్యక్తంచేశాడు. ప్రవీణ్ రెడ్డి నుంచి తమకు రక్షణ కల్పించాలని ఆదివారం మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు › 2వ పేజీలో

# రైతులకు సబిత భరోసా

సబితను కలిసిన గుర్రంగూడ రైతులు.. ప్రవీణ్‌రెడ్డి అరాచకాలపై ఫిర్యాదు

భూమి ఇవ్వనందుకు ఇంటి ముందు కందకం తీయించారని ఆవేదన

అండగా ఉంటామని హామీ.. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సూచన



బడంగ్‌పేట, నవంబర్3: తమ భూములను బలవంతంగా లాక్కుంటున్నారంటూ తనను కలిసిన బాధిత రైతులకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్‌గుల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 92లోని బాధిత గుర్రంగూడ రైతులు ఆర్ల నర్సింహ, ఆర్ల శంకర్, ఆర్ల కొమరయ్య, ఇమ్మిడి మల్లేశ్, బాలకృష్ణ తదితరులు బీఆర్ఎస్ నేత ముత్యంరెడ్డితో కలిసి › 2వ పేజీలో

కోదండరాంను నిలదీసిన

## పౌర సమాజం

'మాట-ముచ్చట'లో కాంగ్రెస్ గ్యారెంటీలపై చర్చ

ఎగవేతల సర్కార్‌పై ఎందుకు పోరాడట్లేదని ప్రశ్నల వర్షం

వినకపోతే సర్కార్ గల్లాపట్టి అడిగే హక్కు ఉన్నదన్న కోదండరాం

› 2



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర వద్ద కామారెడ్డి -కరీంనగర్ రహదారిపై ధాన్యం పోసి నిరసన తెలుపుతున్న రైతులు

## వడ్ల కొనుగోళ్లు వట్టిమాటే

ధాన్యం కొనుగోళ్లను గాలికొదిలేసిన ప్రభుత్వం

ప్రైవేటు వ్యాపారుల చేతిలో నష్టపోతున్న రైతులు

మద్దతు ధర దక్కక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు

› 10

## ఓట్లు కావాలె.. వడ్లు వద్దా?



**నమ్మి మోసపోయిన రైతులు.. అరిగోస పెడుతున్న కాంగ్రెస్** › 10

**పేరుకే కొనుగోలు కేంద్రాలు.. ఎక్కడా ధాన్యం సేకరణ చేస్తలేరు**

**30 శాతం దళారులే కొన్నరు.. ఇప్పటికైనా కండ్లు తెరువుండ్రి**

**ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలి**

**మద్దతు ధర ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన.. హరీశ్ హెచ్చరిక**

డెడికేటెడ్ కమిషన్‌కు

## గ్రీన్‌సిగ్నల్

**బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణకు వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం**

**ఎట్టకేలకు కండ్లు తెరిచిన రాష్ట్ర ప్రభుత్వం**

**హైకోర్టు అక్షింతలతో దిగివచ్చిన వైనం**

**ముందే హెచ్చరించిన 'నమస్తే తెలంగాణ'**

హైదరాబాద్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలను జారీ చేశారు. హైకోర్టు అక్షింతలతో సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై చర్చించిన సర్కారు ఎట్టకేలకు కండ్లు తెరిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల శాతంపై నిర్ణయానికి రాజ్యాంగంలోని 340వ అధికరణ మేరకు స్వయంప్రతిపత్తి కలిగిన డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సి › 3వ పేజీలో



## కేసీఆర్ నిప్పు.. టచ్ చేయలేరు

తెలంగాణకు 24 గంటల కరెంటు ఇచ్చినందుకు జైల్లో పెడతారా?

విద్యుత్తు కమిషన్ చైర్మన్ జస్టిస్ లోకూర్ ఎప్పుడు పనిచేశారో మాకు తెలియదు

వివరణ తీసుకోలేదు, విచారణ చేయలేదు

విషం కక్కుతున్న కొన్ని మీడియాసంస్థలు

సర్కార్‌కు తిథి పెట్టేందుకు ప్రజలు సిద్ధం

అసదుద్దీన్ గురించి మాట్లాడటం వేస్ట్

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం

› 3

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb FRESH CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు
12 గుడ్ల రిటైల్ ధర ₹76
ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 128
డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 218
రిటైల్ లైవ్ బర్డ్ కిలో 150
స్కిన్‌లెస్ కిలో 248
Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది